సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 91 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం | 26.07.2025



## ఎంసీహెచ్ సేవలు భేష్

- శానిటేషన్ బాగుంది
- సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించాలి
- సరిపడా మందుల నిల్వలు ఉండాలి
- వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్ రెడ్డి

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జనగామ ఎంసీహెచ్‌లో సేవాలు బాగున్నాయని వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కలెక్టర్ రిజ్వాన్ బాషాతో కలిసి జనగామలోని ఎంసీహెచ్‌ను తనిఖీ చేశారు.

2 లో

## ఫీవర్ సర్వే చేపట్టాలి

- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**జనగామ, మన చౌరాస్తా :** సీజనల్ వ్యాధులపై అధికారలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటింటా ఫీవర్ సర్వేలు చేపట్టాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, డైరెక్టర్ సృజనతో కలిసి ఆమె కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో జనగామ నుంచి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జిల్లా పరిషత్ సీఈవో మాధురిషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపద్యంలో జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న చర్యలను అందుకు చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా వైద్య శాఖ, పంచాయతీ శాఖ అధికారులు సంయుక్తంగా సమన్వయంతో క్షేత్రస్థాయిలో మారుమూల గ్రామాలలో పర్యటించాలన్నారు. వైద్య అధికారులు ఫీవర్ సర్వే చేపట్టాలని గ్రామపంచాయతీ అధికారులు శానిటేషన్ పై నిరంతరం దృష్టి పెడుతూ పారిశుద్ధ్యం మెరుగుపరచాలన్నారు. డ్రైనేజీలు శుభ్రపరచాలని, ఖాళీ ప్రదేశాలలో నిలువ ఉన్న నీటిని తక్షణం తొలగించాలని, వీలు కాని ప్రదేశాలలో మురుగు నీటిలో ఆయిల్ బాల్స్ వేయించాలన్నారు. జ్వరాలు రాకుండా దోమ లార్వా పెరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిలోనూ వర్షపు నీరుకాని, గ్రామపంచాయతీ సరఫరా చేసిన నీరు కానీ నిలువ ఉంచరాదని, నీరునిలువ చేసుకున్న వాటిపై మూతలు పెట్టి భద్రపరుచుకోవాలన్నారు. డ్రై డే చేపట్టి, కొబ్బరి బోండాలు, పాడైన కూలర్లు, పాత టైర్లు తొలగింప చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన పరచాలన్నారు. తాగునీటి సరఫరా లో పైపులైన్ల లీకేజీ గుర్తించాలని మరమ్మతులు ఉంటే తక్షణం



చేపట్టాలన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను శుభ్రపరచి తాగునీటిని క్లోరినేషన్ చేయించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ వివరిస్తూ... ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులను అప్రమత్తం చేశామని వర్షాలు నిరంతరంగా కురుస్తున్నందున కార్యకలాపాలను ముమ్మరంగా చేపడుతున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ శాఖ అధికారిణి స్వరూప, వైద్య శాఖ అధికారి మల్లికార్జున్ రావు, మిషన్ భగీరథ అధికారి శ్రీకాంత్, పంచాయతీరాజ్ ఇంజనీర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

# తుది దశకు బతుకమ్మ కుంట పనులు

## పర్యవేక్షించిన కలెక్టర్, అడిషనల్ కలెక్టర్





**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణానికి స్పెషల్ అట్రాక్షన్ గా ఉండే బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు పూర్తి కావచ్చాయని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శుక్రవారం పట్టణంలో గల బతుకమ్మ కుంటను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రూ. కోటి 50 లక్షలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు జరుతున్నాయన్నారు. కుంటను పంచతంత్ర థీమ్ తో అభివృద్ధి చేస్తున్నామన్నారు. సుందరీ కరణ నేపథ్యంలో గ్రిల్స్, గజిబోలు, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులనుసివిల్ వర్క్స్ వారం లోగా పూర్తి చేసి ,15 రోజుల్లోగా బతుకమ్మ కుంట ప్రారంభించేలా పనులు జరగాలన్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాటు చేయనున్న అట వస్తువుల పరికరాల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. వారి వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈ రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.



# ఎంసీహెచ్ సేవలు భేష్

- శానిటేషన్ బాగుంది
- సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించాలి
- సరిపడా మందుల నిల్వలు ఉండాలి
- వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్ రెడ్డి




జనగామ, మన చౌరాస్తా : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జనగామ ఎంసీహెచ్‌లో సేవాలు బాగున్నాయని వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ, పర్యవేక్షణ ప్రత్యేక అధికారి గా నియమాకమైన వెంకటేశ్వర్లు శుక్రవారం జిల్లాలోని చంపక్ హిల్స్ లోని మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎంసీహెచ్‌లో అందుతున్న వైద్యాన్ని, వివిధ విభాగల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు ముందుగా ఓపీ, చిన్న పిల్లల వార్డులను పరిశీలించి.. ఎంత మంది చిన్నారులు వైద్యం పొందుతున్నారు, ఏ ఏ సమస్య లతో ఇక్కడికి వచ్చారు అని డాక్టర్లను అలాగే ఏ సమస్య తో ఇక్కడికి వచ్చారు, ఎక్కడి నుంచి వచ్చారు, ఎన్ని రోజుల నుంచి వైద్యం తీసుకుంటున్నారు, టైమ్ కి మందులు ఇస్తున్నారా, డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారా అని పెషేంట్లను అడి తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పెషేంట్ తల్లిదండ్రులు మాట్లాడుతూ అడ్మిట్ అయిన నాటి నుంచి నేటి వరకు మంచి వైద్యం అందడంతో తమ పిల్లలు బాగా కవర్ అయ్యారాని, టైంకు ముందులు, భోజనం ఇస్తున్నారని ప్రత్యేక అధికారికి, కలెక్టర్‌కు వివరిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎంసీహెచ్‌కు సంబంధించిన వివిధ విభాగల వైద్యులతో, సిబ్బందితో ప్రత్యేక అధికారి, కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండటమే కాకుండా అవగాహన కలిగి ఉండటం కూడా ప్రాధాన్యం అన్నారు. మాత శిశు ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందుతున్న తీరు బాగుందని, ఆస్పత్రి అంతా శానిటేషన్ నిర్వహణ చక్కగా ఉందన్నారు. నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నైట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా శానిటైజేషన్ చేయాలని అధికారులకు సూచించారు. వైద్య, మున్సిపల్, పంచాయతీ శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయంగా ఉండాలన్నారు. వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని... మందుల నిల్వలు సరిపడా పెట్టుకోవాలని.. ఏమైనా. ఇబ్బందులు ఎదురైతే వెంటనే తమ దృష్టి కి తీసుకరావాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టెందుకు క్షేత్ర స్థాయి నుంచి వివిధ శాఖల అధికారులు బాగా పని చేస్తున్నారన్నారు. తప్పనిసరిగా ప్రతీ ఇంట్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించామన్నారు. స్పెషల్ ఆఫీసర్స్‌ని నియమించి పర్యవేక్షణ చేపిస్తున్నామన్నారు. మున్సిపల్, పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ లు చేయడమే కాకుండా నిరంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్ర స్థాయి సందర్శనలు చేసేలా తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. దోమల వ్యాప్తిని నివారించేందుకు, మురికి గుంటల్లో ఆయిల్స్ బాల్స్ వేస్తూ... గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారన్నారు. టీబీ ముక్త భారత్ అభియాన్ కింద ప్రతీ ఇంటికి వెళ్లి స్క్రినింగ్ చేస్తున్నారని, ఇప్పటి వరకు 40 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అందులో 54,148 మందికి స్క్రీనింగ్ నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ మల్లికార్జున రావు, జీఎంసీ ప్రిన్సిపాల్ నాగమణి, మెడికల్ సూపరింటెండెంట్ రాజలింగం, ప్రోగ్రాం ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.










# ఏసీ రెడ్డి వర్ధంతి సభను జయప్రదం చేయండి

## సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** సీపీఎం ఉద్యమ నిర్మాత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, జనగామ మాజీ ఎమ్మెల్యే ఏసీ రెడ్డి నరసింహారెడ్డి 34వ వర్ధంతి సభ ఈనెల 28న నిర్వహించనున్నట్టు సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి తెలిపారు. జనగామలోని సాయిరాం కన్వెన్షన్ హాల్లో జరిగే ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో కరపత్రం విడుదల చేశారు. అనంతరం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కనకారెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ ఏసి రెడ్డి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జనగామ, ఆలేరు ప్రాంతాల్లో ముఖ్యమైన భూమిక పోషించడమే కాకుండా ఈ ప్రాంతంలో పీడనకు గురవుతున్న ప్రజలకు రక్షించారని తెలిపారు. జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పుత్కనూరు ఉపేందర్, నాయకులు దాసగొని సుమ, బొట్టు సూరి, బొట్టు శివ, కనకచారి, సౌందర్య, భిక్షపతి, దామెర అబ్రహం లింకన్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కగా లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్ష

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** ఈనెల 27న జరగనున్న లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. పరీక్ష నిర్వహణపైన శుక్రవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27 న స్థానిక ఏబీవీ కాలేజీలో జరిగే లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్ష ను ఎలాంటి ఆటంకాలు ఎదురు కాకుండా పక్కాగా నిర్వహించాలన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ పరీక్షకు మొత్తం 173 మంది హాజరవ్వనున్నారని, ఇన్విజిలెటర్లు 8 మంది ఉంటారన్నారు. ఈ పరీక్ష కి ఏడీ, ల్యాండ్, సర్వే కోఆర్డినేటర్, చీఫ్ సూపరింటెండెంట్ గా డీఎస్‌డీవో, చీఫ్ అబ్జర్వర్ గా బీసీ వెల్ఫేర్ అధికారి వహరించనున్నారు. ఈ సమావేశంలో పోలీస్, రెవెన్యూ, విద్యుత్, వైద్య శాఖకి చెందిన అధికారులు పాల్గొన్నారు.

# చేర్యాల బంద్ సక్సెస్

- డివిజన్ ఆకాంక్షను వ్యక్తపరచిన ప్రజలు
- స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్న వ్యాపారులు



చేర్యాల, మన చౌరాస్తా : చేర్యాలను రెవిన్యూ డివిజన్‌గా చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నాలుగు మండలాల బంద్ కార్యక్రమం శుక్రవారం సంపూర్తిగా జరిగింది. ఈ సందర్భంగా చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ మాట్లాడుతూ చేర్యాల ప్రాంత చిరకాల కోరిక అయిన రెవిన్యూ డివిజన్ ను ఏర్పాటు చేసేంతవరకు ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు. అందులో భాగంగానే చేర్యాల మద్దూరు కొమరవెల్లి దూలిమిట్ట మండల కేంద్రాలతో పాటు చేర్యాల పట్టణంలో బందును విజయవంతంగా నిర్వహిస్తూ పాదయాత్ర, బైక్ ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తామని హామీ ఇచ్చారని దానిని పక్కనపెట్టి చేర్యాల ప్రజల ఆకాంక్ష పై నీళ్లు చల్లారని అన్నారు. ఇప్పటికైనా చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని లేనిపక్షంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని అన్నారు. ఇది భౌతిక అంశం కాకుండా చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్ష, అస్తిత్వం అని అన్నారు. వ్యాపార వాణిజ్య వర్గాలు ఇచ్చిన స్ఫూర్తితో ఆగస్టు సెప్టెంబర్ నెలలో ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని అన్నారు. త్వరలో విద్యాసంస్థల బంధు రహదారి దిగ్బంధం చలో కలెక్టరేట్ వంటావార్పు తదితర అంశాలపై తేదీలను ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, పిల్లి చంద్రం, పోలోజు వెంకటాద్రి, ఎక్కల దేవి సుధాకర్, ఈరి భూమయ్య, సుతారి రమేష్, భాస్కర్ రెడ్డి, మమత, ప్రసాద్, పరమ శేఖర్, భూమి గారి మధుకర్, ఆంజనేయులు, నంగి కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి, పుల్లారెడ్డి, పొన్నబోయిన శ్రీనివాస్, కర్రే నర్సిరెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.




# కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయం

## మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్



**జనగామ, మన చౌరాస్తా :** రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చిన ఎక్కడైనా కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమని జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. శుక్రవారం జనగామ మండలం వడ్ల కొండలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ చేసి అనంతరం స్థానిక ఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి గ్రామ శాఖ అధ్యక్షుకడు దండబోయిన ధర్మేందర్ అధ్యక్షత వహించగా శివరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా వడ్ల కొండ గ్రామానికి మంజూరైన కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు బాలరాజు, మహిళా జిల్లా కార్యదర్శి గుండె పద్మ, మండల ప్రధాన కార్యదర్శి గాజె అనిల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండె సుదర్శన్, బనుక ప్రభాకర్, రాకేష్ రెడ్డి, గువ్వ సంజీవ, బార్ల సిద్దిమల్లు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్, గ్రామ ఎస్సీ సెల్ సుమన్ రాజ్, బీసీ సెల్ నామాల ఎల్లేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆయిలయ్య, రంగారెడ్డి, రెడ్డబోయిన శ్రీను, నామాల రాణి, బనుక రవళి, నాయకులు నాగేష్, రఘు గౌడ్, రాజు, శ్రీను, అరవింద్, రవి తదితరులు పాల్గొన్నారు.

### జనగామలోని 13వ వార్డులో...



ధర్మకంచ 13వ వార్డులో ఇటీవల ప్రభుత్వం ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి కూడా మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజు యాదవ్ భూమి పూజ చేశారు. పార్టీ వార్డు అధ్యక్షుడు మిద్దెపాక స్టాలిన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేడ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోట్ల నరసింగరావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు గాదెపాక రాముచందర్, బొట్ల శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, 30వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు మంతపురి ప్రకాష్, 14వ వార్డు పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అజమ్, సీనియర్ నాయకురాలు అండాలు, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు కోడిశాల సరిత, నాయకులు కోడిశాల అశోక్, మైనార్టీ సెల్ పట్టణ సీనియర్ నాయకులు మహమ్మద్ సలీమ్, ఎస్సీ సెల్ వార్డు అధ్యక్షులు గొర్రె ఉమేష్, గడ్డం రాజు, బొంకురి రాకేష్, రహ్మాన్, నమిలే కృష్ణ, సాయి, పరమేష్, సాయి, హరీష్, శివ, శ్రీనాథ్ పాల్గొన్నారు.

# 28న కలెక్టరేట్ ముందు దీక్ష



**జనగామ రూరల్, మన చౌరాస్తా :** జిల్లాలోని గానుగుపహాడ్, చిటకోడూరు వంతెనలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న కలెక్టరేట్ ముందు దీక్ష నిర్వహించనున్నట్లు బ్రిడ్జి సాధన సమితి ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుడు, మాజీ ఎంపీపీ మేకల కళింగరాజు మాట్లాడుతూ బ్రిడ్జి సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టే రిలే నిరాహారదీక్షలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బ్రిడ్జి నిర్మాణ సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్, సభ్యులు తొట్టె కృష్ణ, గొంగళ్ళ కుమార్, సతీష్, పులి పవన్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల నేరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**బచ్చనపేట, మన చౌరాస్తా :** ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు కంటున్న సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇంద్రనగర్ కాలనీ చెందిన కొల్లూరి రమేష్ కవితలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని కొబ్బరికాయలు కొట్టిన అనంతరం మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులు రమేష్, కవిత మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మా సొంతింటి కల నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, సహకరించిన మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా సందీప్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆవదూత శ్రీనివాస్, దేవరకొండ రమేష్, వేణు వందన, వడ్డేపల్లి వెంకటరెడ్డి, సిద్దేశ్వర స్వామి దేవస్థాన డైరెక్టర్ రామకృష్ణ, టౌన్ ఉపాధ్యక్షుడు గంధమల్ల కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి కర్రే నరేష్, ఎస్సీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు నల్ల మహేందర్, కురాకుల రవి, నాయకులు జార్జి, మేకల రమేష్, యువ నాయకులు అఖిల్ మాల, రాకేష్ పాల్గొన్నారు.

# గంజాయి అమ్మడానికి ప్రయత్నించిన వ్యక్తి అరెస్టు

**చేర్యాల, మన చౌరాస్తా :** గంజాయి అమ్మడానికి ప్రయత్నించిన వ్యక్తిని సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీస్ బృందం శుక్రవారం అరెస్టు చేసి అతని నుంచి 122 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చేర్యాల సిఐ శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా చేర్యాల పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ చేర్యాల పట్టణానికి చెందిన పోచమడ్ల రాము తండ్రి ఐలయ్య అయ్యప్ప కాలనీ సమీపంలో గంజాయి విక్రయిస్తూ తాగుతున్నారనే నమ్మదగిన సమాచారంతో సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీస్ బృందం వెళ్లి రైడ్ చేయగా నిందితున్ని పట్టుకొని వివరాలు సేకరించినట్లు తెలిపారు. హైదరాబాద్ అన్నాసాగర్ నుంచి గుర్తు తెలియని వ్యక్తి ద్వారా కొనుగోలు చేశారని నిందితుడు తెలిపినట్టు వివరించారు. అతని నుంచి 122 గ్రాముల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ తెలిపారు. గ్రామాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు లేదా కలిగి ఉన్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు 100 నంబర్ లేదా 8712667100 నంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు. తల్లి దండ్రులు వారి పిల్లలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని సూచించారు.




### తాండవం షూటింగ్‌లో

# బాలకృష్ణ

చిత్రసీమలో కొన్ని కలయికలు ఎంతో ప్రత్యేకం. వాళ్లు మళ్లీ జట్టు కట్టారంటే చాలు... అంచనాలు ఆకాశాన్ని తాకుతాయి. అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తారు. నందమూరి బాలకృష్ణ - బోయపాటి శ్రీను కలయిక అలాంటిదే! వరుసగా మూడు సినిమాలతో సంచలన విజయాల్ని సొంతం చేసుకున్నారు ఈ ఇద్దరూ. నాలుగో చిత్రం కోసం మరోసారి జట్టు- కట్టారు. ఆ చిత్రం విజయవంతమైన 'అఖండ'కి కొనసాగింపుగా 'అఖండ 2 : తాండవం' పేరుతో రూపొందుతోంది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఇందులో బాలకృష్ణ సరసన సంయుక్తా మేనన్ నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ముఖ్య భూమిక పోషిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అడవుల్లో చిత్రీకరణ సాగుతోంది. వారం రోజులపాటు- సాగే ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణపై కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నట్టు- సినీ వర్గాలు తెలిపాయి. దసరా సందర్భంగా సెప్టెంబరు 25న ప్రేక్షకుల ముందుకొస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: సి.రాంప్రసాద్, సంతోష్ డిటాకే, కళ: ఎ.ఎస్.ప్రకాశ్, కూర్పు: తమ్మిరాజు.